# నాన్న కలను నిజం చేసిన డాక్టర్



- ప్రముఖ చానల్ నుండి ఉత్తమ వైద్యునిగా అవార్డు అందుకున్న డా.జిశ్యామ్ కుమార్
- మారుమూల కుగ్రామంలో పుట్టి మహోన్నతంగా ఎదిగిన నేటి తరం వైద్యుడు
- వేలాది మంది ప్రముఖుల సమక్షంలో అవార్డు అందుకున్న ఖమ్మం వైద్యుడు
- నాన్న ఆశయాన్ని నిజం చేస్తూ పేదలకు వైద్యం పంచుతున్న మనసున్న డాక్టర్
- డా.జిశ్యామ్ కుమార్‌కు అవార్డు దక్కడం పట్ల పలువురి హర్షం



నిజంగా ఓ వైద్యుడు తన తండ్రి గర్వపడేలా, తన కోసం ఆయన తండ్రి కన్న కలలను నిజం చేసిన సందర్భమనే చెప్పాలి... మారు మూల కుగ్రామంలో పుట్టి మట్టి మనుషుల మధ్య పెరిగినా మహోన్నతమైన వ్యక్తిత్వంతో ఆయన వేసిన అడుగులు నేడు ఒక ఉన్నతమైన ఆశయం కలిగిన వాడిగా నిలబెడుతున్నాయి. ఆయనే ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పల్మనాలజిస్ట్ శ్రీ బాలాజీ చెస్ట్ హాస్పిటల్ అధినేత డా.జి.శ్యామ్ కుమార్. ఆదివారం హైదరాబాద్‌లో ఒక ప్రయివేటు ఛానల్ సంస్థ నుండి ఉత్తమ వైద్యునిగా అవార్డు అందుకున్న వేళ ఆయన కుటుంబంలో ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాన్న తనను డాక్టర్‌గా చూడాలనీ, పేదలకు సాయం చేసిన రోజున తాను ఎంతో సంతోష పడాలని కన్న కలలకు రూపం ఇచ్చిన డా.జి.శ్యామ్ కుమార్‌కు జిల్లాలోని పలువురు ప్రముఖులు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నాన్న ఆశయాన్ని సరిగ్గా ఫాదర్స్ డే రోజున తీసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని డా. జి.శ్యామ్‌కుమార్ కెరటం న్యూస్‌కు తెలిపారు.

'పూలల్లో సువాసన, మనుషుల్లో యోగ్యత దాచినా దాగవు.. ఒకరి ప్రతిభను తొక్కిపట్టాలని ప్రయత్నించినా ఫలించవు..'ఈ మాటలు అన్నది ఎవరో కాదు సాక్షాత్తూ భారతదేశపు తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ..అంతటి మహానుభావుని నోటినుండి వెలువడిన ఈ అద్భుతమైన మాటలను అక్షరాలా నిజమని నిరూపించాడు ఓ యువకుడు..పుట్టింది జిల్లా మారుమూలలోని ఒక కుగ్రామంలోని సామాన్య కుటుంబంలోనే అయినా తన పట్టుదల, ఆశయంతో అనుకున్నది సాధించి చూపించాడు.. తనలోని యోగ్యతను చాటిచెప్పి సమాజంలోని యువతకు, భావి వైద్యులకు సరికొత్త మార్గనిర్దేశం చేశాడు..పల్మనాలజిస్టుగా, డయాబెటాలజిస్టుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాదు, చుట్టుపక్కల జిల్లాల్లోనూ ఒక మంచి ప్రజావైద్యునిగా తన కంటూ ఒక ప్రత్యేకమైన చరిత్రను లిఖించుకున్నాడు.. ఆయనెవరో కాదు ఖమ్మంలోని శ్రీబాలాజీ చెస్ట్ హాస్పిటల్ సీనియర్ వైద్యుడు డా.జి. శ్యామ్‌కుమార్.

ప్రస్తుతం పల్మనాలజీ వైద్యునిగా వేలాది మందికి అతితక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తున్న డా. శ్యామ్‌కుమార్ ప్రస్థానాన్ని పరిశీలిస్తే ప్రస్తుత భద్రాద్రిజిల్లా పాల్వంచ మండలంలోని పాయకారి యానంబైలు గ్రామం పరిధిలోని పూసలతండా అనే కుగ్రామంలో గుగులోత్ బద్యానాయక్, కాంతి దంపతుల నలుగురు సంతానంలో అందరికన్నా చిన్నవాడు. (బద్యానాయక్, కాంతి దంపతుల నలుగురు సంతానంలో పెద్దక్క మారు, అన్నయ్య రాము, చిన్నక్క పున్నమ్మ, తరువాత శ్యామ్‌కుమార్) సాధారణ కుటుంబంలోనే పుట్టినా తల్లిదండ్రులకు చివరి సంతానమైనా శ్యామ్‌కుమార్ ఆలోచనలు మాత్రం అందరికన్నా పెద్దగా ఉండేవి. చిన్నప్పటినుండే చదువులో మెరుగైన ఫలితాలు సాధించిన శ్యామ్ ఉగ్గుపాలు తాగిన రోజునుండే తన లక్ష్యంకోసం గురిపెట్టాడు. దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చెప్పినట్టు కలలు కనండి వాటిని సార్ధకం చేసుకోండి అనే మాటలకు తగ్గట్టుగా అనుకున్న లక్ష్యం సాధించి ప్రస్తుతం శ్రీబాలాజీ హాస్పిటల్ పేరుతో పేదలకు అతితక్కువకే వైద్యం పంచుతున్నాడు. అందరి లాగానే 1నుండి 4వ తరగతి వరకూ స్థానికంగా పూసల తండాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను ఆరంభించాడు. 4నుండి 10వరకూ కిన్నెరసాని ఆశ్రమ పాఠశాలలో చదువుకుని ఇంటర్ విద్యను కొత్తగూడెంలో పూర్తిచేశాడు. డాక్టర్ కావాలని చిన్న నాటినుండి కన్న కలలను నిజం చేసుకునేందుకు గాను ఎంబీబీఎస్ ఖమ్మంలోని మమత ఆస్పత్రిలో మంచి మెరిట్‌తో పూర్తిచేశాడు. అక్కడ కూడా తన ప్రతిభతో అత్యుత్తమ మార్కులతో ఎంబీబీఎస్ పూర్తిచేసి ఆంధ్రా మెడికల్ కాలేజీ వైజాగ్(కింగ్ జార్జ్ హాస్పిటల్)కేజీహెచ్‌లో దిగ్విజయంగా పూర్తిచేసి పరిపూర్ణమైన వైద్యునిగా పీజీ పట్టాపొందాడు. డా.శ్యామ్‌కుమార్ సతీమణి ప్రశాంతి ప్రస్తుతం న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు సాత్విక్ నాయక్, వేదిక్‌నాయక్ ఉన్నారు.










## నాన్న కలను నిజం చేసిన వైద్యుడు..

పల్మనాలజీ రంగంలో పీజీ పూర్తిచేసిన డా.శ్యామ్ ఇక తన ప్రస్థానాన్ని ఖమ్మంలో తమ ఇష్టదైవమైన శ్రీ బాలాజీ హాస్పిటల్ పేరుతో ప్రయివేటు ఆస్పత్రిని ప్రారంభించాడు. నాటి నుండి నేటి వరకూ పల్మనాలజిస్టుగా, డయాబెటాలజిస్టుగా అద్భుతమైన వైద్య సేవలు అందిస్తూ తనవద్దకు వచ్చే రోగులను కంటికి రెప్పలా కాపాడుతూ ఎంతటి రిస్క్ కేసునైనా తన చాకచక్యంతో వైద్యం అందించి రోగులకు ఆరోగ్యం పంచేవాడు. ఇలా తన వద్దకు వచ్చే వస్తున్న రోగుల సంఖ్య పెరుగుతూ సమాజంలో మంచి పేరున్న వైద్యునిగా గుర్తింపు పొందాడు. ఈ క్రమంలోనే 2017లో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలోని ఐసీయూలోని క్రిటికల్ కేర్ విభాగాన్ని పర్యవేక్షించేందుకు గాను సూపర్ స్పెషాలిటీ డిపార్ట్ మెంటుకు పల్మనాలజిస్టుగా నియామకం అయ్యారు. అక్కడ కూడా తన ప్రతిభతో రోగులకు వైద్యం అందిచి సీరియస్ కేసులను సైతం పరిశీలించి వైద్య సేవలతో ఆరోగ్యం పంచి అనేకమంది అభిమానాన్ని చూరగొన్నారు. తన సేవలతో నాన్న పేరు సార్ధకం చేస్తూ.. నాన్న ఆశయాన్ని బతికిస్తున్నారు.